


## ఓయూ ఇంజినీరింగ్ విద్యార్థుల సిటీ టూర్

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని అన్ని విభాగాలలో బీఈ మొదటి సెమిస్టర్లో చేరిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ఇండక్షన్ ప్రోగ్రామ్లో భాగంగా శనివారం సిటీ టూరు నిర్వహించారు. ఆరు బస్సుల్లో విద్యార్థులు ఓయూ క్యాంపస్ మొత్తంతో పాటు నగరంలోని దర్శనీయ ప్రదేశాలను సందర్శించారు. ఈ బస్సులకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు అసెంబ్లీ, పబ్లిక్ గార్డెన్, రవీంద్ర భారతి, సెక్రెటేరియట్, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరవీరుల జ్యోతి, ట్యాంక్ బండ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విప్రో, ఇన్ఫోసిస్, హైటెక్ సిటీ, మైండ్ స్పేస్, వేవ్ రాక్, పెద్దమ్మగుడి, కేబుల్ బ్రిడ్జి, ఐకియా తదితర ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ ఈ ట్రిప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.

# మంత్రి కేటీఆర్ సహకారంతో బ్రహ్మాండమైన పనులు

### రూ.2.75 కోట్లతో మొహిని చెరువు స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బాగ్ అంబర్ పేట:- సెప్టెంబర్ 30, (వాయిస్ టూ డే) రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో అంబర్పేట నియోజకవర్గంలో బ్రహండమైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు.

బాగ్ంబర్పేట డివిజన్లోని మొహిని చెరువు స్మశాన వాటికను రూ. 2.75 కోట్లతో అభివృద్ధి చేసే పనులకు డివిజన్ కార్పొరేటర్ బి. పద్మవెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత మొహిని చెరువు గ్రేవ్ యార్డు అభివృద్ధికి మంత్రి కేటీఆర్ రూ. 2.75 కోట్లు మంజూరు చేశారన్నారు. అంబర్పేట ప్రజలు ఇక్కడకు వచ్చి దహన సంస్కారాలు చేస్తుంటారని, వారికి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని మంత్రి కేటీఆర్ చెప్పారన్నారు. అవసరమైన ఇంకా పదికోట్లు మంజూరు చేస్తానని, ఒక మహాప్రస్థానం లాంటి గ్రేవ్ యార్డు తయారు చేయాలని సూచించారని చెప్పారు. జీహెచ్ఎంసీ అధికారులు కూడా ఒక మంచి మోడల్ మహాప్రస్థానం చేయడానికి డిజైన్ చేశారని, వారందరు కూడా కూర్చొని సూచనలు ఇచ్చుకుంటూ దీన్ని అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఐదు డివిజన్లు ఉన్నాయని, ఇందులో బాక్అంబర్పేట డివిజన్ అంటే తనకు చాలా ప్రేమ అని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత డివిజన్లోని ప్రతి బస్తీలో అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. 15 ఏండ్లు ప్రజాప్రతినిధిగా ఉంటూ ఏమీ పనులు చేయకుండానడుచుకుంటూ దండం పెట్టుకుంటూ పోయి పనులన్నీ విస్మరించిన తరువాత ఈ మూడు సంవత్సరాలు అంటే కోవిడ్ రెండు సంవత్సరాలు పోయిన తరువాత మూడేండ్లలో ప్రతి బస్తీని తాగి అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రస్తుత బడ్జెట్లో క్వాలిటీ పనులు చేయించుకోవాలని,ఇంకా బడ్జెట్ సరిపోకుంటే మరింత బడ్జెట్ తీసుకొస్తానన్నారు. మహాప్రస్థానం లాగే డెవలప్మెంట్ చేసుకుందామని ప్రబంధక కమిటి సభ్యులకు సూచించారు.

మూడు వేల డబుల్ బెడ్ రూమ్లు ఇచ్చాము... అంబర్పేట నియోజకవర్గంలో మూడు వేల డబుల్ బెడ్ రూమ్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు.

వాటికి సంబంధించి పత్రాలు తన చేతుల మీదుగా ఇవ్వడం చాలా గర్వంగా ఉందన్నారు. ముస్లీంలకు గ్రేవ్ యార్డు లేకపోతే మూడు ఎకరాల స్థలం వారి స్మశాన వాటికకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మల్లిఖార్జుననగర్ వద్ద ఏడెనిమిది ఎకరాల స్థలం ఓయూకు సంబంధించి ఉంది. అందులో మంచి అందమైన పార్కును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ పేర్రాజు, డీఈ ప్రవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు శ్రీరాములుముదిరాజ్, పి.గెల్వయ్య, ఎర్రబోలు నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, దిలీప్, మిర్యాల రవీందర్, టి.రమేష్, మహిళా నాయకురాళ్లు భారతీరెడ్డి, పద్మజ ముదిరాజ్, శారద, తదితరులు పాల్గొన్నారు.




## వైపర్ విద్యార్థిని ని అభినందించిన కళాశాల యాజమాన్యం

కూకట్ పల్లి : సెప్టెంబర్ 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఆల్విన్ కాలని లో నివాసం ఉంటూ, మెరిల్ హెల్త్ కేర్ రోబోటిక్ విభాగం లో ఉద్యోగం చేస్తున్న,మెదక్ జిల్లా ,నర్సాపూర్ మండలం ,చిప్పల్తుర్తి గ్రామానికి చెందిన వడ్ల రమ్యశ్రీ, నర్సాపూర్ లోని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కళాశాలలో లో, బి ఫార్మసీ 2023 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి నందుకు కళాశాల యాజమాన్యం సత్కరించడం జరిగింది,ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ , క్యాంపస్ ప్లేస్మెంట్ ద్వారా మంచి ప్యాకేజీ తో , వివిధ కంపెనీల్లో అవకాశం రావడం జరిగినప్పటికీ, బి ఫార్మసీ చదివినందుకు వైద్య సేవలో నే ఉద్యోగం చేయాలనే సంకల్పంతో ,మెరిల్ హెల్త్ కేర్ రోబోటిక్ విభాగం లో చేరి ఉద్యోగం చేస్తున్నందున అభినందిస్తూ, విష్ణు ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషనల్ యాజమాన్యం, ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ అల్లూరి అధ్యక్షతన,ముఖ్య అతిథి రవీంద్ర బాబు,గౌరవ అతిథి లక్ష్మి ప్రసాద్ డైరెక్టర్ ఆఫ్ బి వి అర్ ఐ టి ,ల చేతుల మీదుగా శాలువాతో సత్కరించారు.

## ప్రైవేట్ టీచర్స్ శ్రమ చాలా విలువైనది



సికింద్రాబాద్: సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రైవేట్ టీచర్స్ విద్యారంగానికి చాలా సేవ చేస్తున్నారని , సమాజ నిర్మాణంలో ప్రైవేట్ టీచర్స్ చాలా కీలకమని , ప్రైవేట్ టీచర్స్ లేనిదే విద్యా రంగం ముందుకు పోని స్థితి ఉందని ఇంటర్మీడియేట్ ఆర్ జే డి బి. జయప్రద బాయి అన్నారు. ఎన్నో ఏళ్లుగా విద్యారంగానికి సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్స్ సేవలను గౌరవిస్తూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతి ని పురస్కరించుకొని సీనియర్ ప్రైవేట్ టీచర్స్ ని సన్మానించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయప్రద బాయి హాజరై మాట్లాడారు. భగత్ సింగ్ జయంతి పురస్కరించుకొని ప్రైవేట్ టీచర్స్ సేవలను గుర్తిస్తూ అభినందన సభ నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ప్రజా సైంటిస్ట్ టి.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు సైంటిఫిక్ దృక్పథంకలిగించడంలో టీచర్స్ పాత్ర చాలా ముఖ్యమని క్లాస్ లో ఓన్లీ సాధారణ విద్యార్థులు మాత్రమే ఉండరు, భవిష్యత్ మేధావులూ ఉంటారు, కాబట్టి విద్యార్థుల మెదడు కు పనిబెట్టే పని టీచర్స్ చేయాలనీ అన్నారు.

# గ్రామాల్లో బ్రహ్మాండమైన అభివృద్ధి

- 14 కోట్ల రూపాయలతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాల సమగ్ర అభివృద్ధి..
- జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 10 కోట్ల రూపాయల నిధుల కేటాయింపు
- ప్రతి కాలనీలో మౌలిక వసతులు
- ఘన స్వాగతం పలికిన గ్రామాల ప్రజలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: అమీన్పూర్, 14 కోట్ల రూపాయల నిధులతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో రెండు గ్రామాలకు 10 కోట్ల రూపాయలు కేటాయించి ప్రతి కాలనీలో సిసి రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు.

అమీన్పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాలలో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లను శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. పట్టణాలకు దీటుగా శరవేగంగా విస్తరిస్తున్న కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పదేళ్లలో రెండు గ్రామాలు పట్టణాల స్థాయికి చేరుకున్నాయని, నూతన కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని కాలనీలలో, గల్లీలలో సిసి రోడ్లు అంతర్గత మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ కనెక్షన్లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.

ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, కులాల పేరిట మతాల పేరుతో సమాజాన్ని విభజించే పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

అమలికు సాధ్యం కానీ హామీలు గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తిరిగి కాలిపోయే మోటర్లు పేలిపోయే ట్రాన్స్ఫార్మర్ల పరిస్థితులు ఉత్పన్నమవుతాయని తెలిపారు.

ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అవినీతి లేని పారదర్శకత పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, నీతీశా శ్రీకాంత్, ఉపసర్పంచులు ఫహీం, జానకి జ్ఞానేశ్వర్, ఎంపీడీవో మల్లీశ్వర్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.



## పూర్తి పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

దళారుల ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

శనివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మూడో విడత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రూపాయి ఖర్చు లేకుండా పైసా అప్పు లేకుండా అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. పటాన్చెరువు నియోజకవర్గం వ్యాప్తంగా 30 వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత తమపై ఉందన్నారు. విడతలవారీగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభయం ఇచ్చారు. అక్టోబర్ రెండవ తేదీన లబ్ధిదారులకు ఇల్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫాథర్ ఆఫ్ హైదరాబాద్ ఐటీ సీబీన్



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రిమాండ్ ను నిరసిస్తూ ఓయూలో శనివారం రాత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబు నాయుడుకు మద్దతు గా 7 గం.నుండి 5 నిమిషాల పాటు " మోత మోగిద్దాం " కార్యక్రమన్ని చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఓయూ పరిశోధన విద్యార్థి ( పీహెచ్డీ ), తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లేట్స్ తో మెత మెగించారు. ఈ కార్యక్రమంలో తలారి శ్రీనివాసరావు మాట్లాడుతూ. దేశానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు, సీఎం గా చంద్రబాబు నాయుడు చేసిన సేవాలు అభివృద్ధి ఎనలేనిదనీ అన్నారు. కొందరు నేతలు స్థాయి తప్పిమాట్లాడుతూ ఒకరు మతాన్ని ఇంకొకరు సెంటిమెంటును అడ్డు పెట్టుకున్న వీరికి చంద్రబాబు నాయుడు ను విమర్శించే స్థాయి లేదన్నారు. చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయనకు మద్దతుగా ఉంటామన్నారు, నూతన హైదరాబాద్ నగరానికి అభివృద్ధి చేసిన ఫాథర్ ఆఫ్ హైదరాబాద్ ఐటీ గా వర్ణించారు.

# పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మార్చుకోవాలి

### తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్ రెడ్డి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) మీడియాలో కొనసాగుతున్న వ్యక్తులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మార్చుకోవాలని తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. అప్పుడే వారు విజయవంతం అవుతారని అన్నారు. ఒకప్పుడు రేడియోతో మొదలైన మీడియా ప్రస్థానం గురించి వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగంలో సీనియర్ ప్రొఫెసర్లు కె. స్టీవెన్సన్, కె.నరేందర్ పదవీ విరమణ సభను ఆర్ట్స్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి విభాగం తరపున ముద్రిస్తున్న ఈ జర్నలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన 'ట్రాన్సిషన్ ఆఫ్ మీడియా పోస్ట్ - ఇండిపెండెన్స్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేడియా, వార్తాపత్రిక, టీవీ జర్నలిజం, లైవ్ కవరేజీలుగా మీడియా వేగంగా వ్యాప్తి చెందిందని అన్నారు. సోషల్ మీడియా ప్రవేశంతో మొత్తం పరిస్థితి మారిపోయిందని చెప్పారు. పాతకాలంలో జర్నలిజంలో చేరిన వారు డిజిటల్ మీడియాకు మారడం చాలా కష్టమని అభిప్రాయపడ్డారు. అలా మారి విజయవంతమైన వారు చాలా అతి తక్కువ మంది మాత్రమేనని పేర్కొన్నారు. 23 ఏళ్లకు పైగా హిందూ దినపత్రికలో పనిచేసిన తన అనుభవాలను వివరించారు. ఇటీవల



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రవేశంతో పని కొంత సులువైనప్పటికీ, అది క్లిష్టతతో కూడుకున్నదని అన్నారు. దానికి ఉదాహరణ చెప్తూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ఒక వ్యాసం కోసం చాట్ జీపీటీని సంప్రదించగా ఆది ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును పేర్కొన్నదని ఉదహరించారు. మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మాట్లాడుతూ సాంకేతికతతో మీడియా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. ఆ మార్పులకు అనుగుణంగా మారకపోతే వెనకబడిపోయే ప్రమాదముంటుందని అన్నారు. తొందరలో ఇంకా ఆడ్వాన్స్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. త్వరలో రోబోలు వచ్చి ఇంటర్వ్యూలు చేసినా ఆశ్చర్యపోకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక బ్రాండ్ సృష్టించుకోవాలని సూచించారు.

# ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లోనికి లింకు రోడ్డు పనులు ప్రారంభించడం సంతోషదాయకం

### ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్, మేకల మధుసూదన్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-ఉప్పల్ సూర్య నగర్ కాలనీ నుంచి ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లోనికి లింకు రోడ్డు సౌకర్యం కల్పించిన హెచ్ఎండిఏ కమిషనర్ అరవింద్ కుమార్కు, ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్, బిఆర్ఎస్ నాయకుడు మేకల మధుసూదన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మేకల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్ లో నివసిస్తున్న వారు ఉప్పల్ లోని ఏ ఆఫీస్ కి వెళ్ళాలన్నా, పోలీస్ స్టేషన్ కి వెళ్లాలన్నా, బస్ స్టాప్ కి వెళ్ళాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విషయమై భగయత్ అసోసియేషన్ వారు హెచ్ఎండిఏ కమిషనర్ అరవింద్ కుమార్ కు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చి ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, వారు తక్షణమే స్పందించి ఉప్పల్ సూర్య నగర్ కాలనీ నుంచి భగాయత్ లేఅవుట్ లోనికి లింకు రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడంతో,అట్టిపనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం సంతోషదాయకమని మేకల మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ బాగాయత్తులోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మేకల మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## కులవృత్తులకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట



కుత్బుల్లాపూర్ : నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డ్ లో 2 కోట్లతో నిర్మించబోయే ఆధునిక దోబీ ఘాట్ ను ఈ రోజు ఎమ్మెల్యే కే పి వివేకానంద్ ముక్యతిదిగా మేయర్ కోలన్ నీల గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్రాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు తో కలిసి శంకుస్థాపన చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వృత్తులను కాపాడుకొనేందుకు ఎన్నో పతకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నారని. రజకులకు 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని ముఖ్యమంత్రి రజకులకు హైదరాబాద్ లో మూడు ఎకరాల స్థలం ఇచ్చి ఆత్మ గౌరవం నిలబెట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో రజకులు, బి.సి, ఎస్.సి, ఎస్.టి వర్గాలను గుర్తించి వారిని ఆర్ధికంగా బలోపెటించాలనేదే మన ముఖ్యమంత్రి యొక్క ఆలోచన, ఒక మంచి దోబి ఘాట్ నిర్మాణం చేసుకుంటున్న సందర్భంగా రజక సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.